www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం 28 డిసెంబర్ 2024
సంపుటి :06 సంచిక : 210 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళ్లు అర్పించే సీఎం

- రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ప్రముఖులు,

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 27:**
భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్ర 2 లో..

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

- జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్,డిసెంబర్27 వెలుతురు:**
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి 2 లో..



## రహదారి నిర్మాణానికి సహకరించాలి

- ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
అదిలాబాద్ పట్టణంలోని తిరుపల్లి సమీపంలో ఆగిపోయిన రహదారి నిర్మాణానికి సహకరించాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు శుక్రవారం రహదారి నిర్మాణం వల్ల ఇళ్లను కోల్పోతున్న వారితో ఆయన మాట్లాడారు రోడ్డు నిర్మాణం వల్ల పట్టణ అభివృద్ధి తో పాటు ప్రయాణికులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు ఇళ్ల యజమానులు ముందుకు వస్తే రావలసిన నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మన్మోహన్ సింగ్ పాత్ర కీలకం



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 27:**
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. దేశం 2 లో..

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం



**న్యూఢిల్లీ,డిసెంబర్27 వెలుతురు:**
భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం 2 లో..



## నిమ్స్ ఆస్పత్రిలో మాజీ ఎంపీ జగన్నాథంను పరామర్శించిన మంత్రి పొన్నం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో , డిసెంబర్ 27:**
నిమ్స్ హాస్పిటల్ లో తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాధం ను శుక్ర వారం నాడు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు, నిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ బీరప్ప ఇతర వైద్యులను అడిగి మందా జగన్నాథం ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ప్రభాకర్ చికిత్స అందిస్తున్నా వివరాలను తెలుసుకున్నారు. మందా జగన్నాథం కు మంచి చికిత్స అందించాలని వైద్యుల బృందానికి సూచించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మహిళా కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పై పొంగులేటి సంతాపం

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 27:**
పాలేరు నియోజకవర్గం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన సందర్భంగా ఆయన తన కార్యక్రమాల మధ్యలో ఆగి మహిళా కూలి రైతులతో ముచ్చటించడం జరిగింది ఈ సందర్భంగా వారు ప్రధానంగా అడిగిన ఇందిరమ్మ ఇండ్ల గురించి "అర్హులయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని" హామీ ఇవ్వడం జరిగింది, అలాగే మన్మోహన్ సింగ్ మృతి పై పొంగులేటి మాట్లాడుతూ ..

**దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది.**

మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన



పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు. 2004 – 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారు. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారని మంత్రి శ్రీనివాస రెడ్డి గుర్తు చేశారు ,ఆయన రాజకీయ 2 లో..

## తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

- మంత్రుల సిఫార్సుల బేఖాతర్
- అప్పట్లో పొరటపాటున శ్రీశైలం కోల్పోయాం
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

**శ్రీశైలం,డిసెంబర్27( వెలుతురు):**
తిరుమలలో తెలంగాణ భక్తులు జరుగుతున్న అసౌకర్యం, అవమానాలపై తెలంగాణ 2 లో..

## న్యూ ఇయర్ గిఫ్టల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



2 లో..

## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు



- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్27 వెలుతురు:**
ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో 2 లో..

## విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

- రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన
- ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని
- కూటమి ప్రభుత్వం హామీని మరచిందని విమర్శలు
- సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస

**అమరావతి,డిసెంబర్27 వెలుతురు:**
విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుతు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి 2 లో..



## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

- ఆయన మరణం దేశానికి తీరని లోటు
- భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన చంద్రబాబు



**న్యూఢిల్లీ,డిసెంబర్27 వెలుతురు:**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని.. అనేక పదవులను 2 లో..



## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

2 లో..

**హైదరాబాద్,డిసెంబర్27 వెలుతురు:**
నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి

(మొదటి పేజీ తరువాయి..)

## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళ్లు అర్పించే సీఎం

వారం నివాళులు అర్పించారు. కర్నాటక బెళగావి నుంచి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి సానుభూతిని తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు నివాళులర్పించిన వారిలో రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ ుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు.తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని మంత్రి కోరారు.

## మహిళా కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జీవితం, వినయంతో కూడిన నడవడిఎప్పటికీగుర్తుండిపోతాయి,నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరింది.ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం - అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారు. దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు.అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు,ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారని ఆయన తెలిపారు, ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు,

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

**హైదరాబాద్,డిసెంబర్27 :**

కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷-లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే)్గ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర్గ÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

సమర్థంగా నిర్వహించారని చెప్పారు.భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు.. కానీ, ఆయన భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు. ఢిల్లీలోని మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు.. మన్మోహన్ లేని లోటు ఎవరూ పూడ్చలేరన్న ఆయన.. ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, యూజీసీ ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు.. దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచారని గుర్తుచేశారు.. మన్మోహన్ సింగ్ పాలనలో 'బెస్ట్ మూమెంట్', 'అతిపెద్ద నిరాశ'.. ఇక, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి దశ దిశను రూపొందించారు మన్మోహన్ అని కొనియాడారు చంద్రబాబు నాయుడు.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్టీఐ చట్టం, నరేగా, ఆధార్ లాంటి ఎన్నో పాలసీలు తీసుకొచ్చారు.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఉన్నతమైన పదవుల్లో పనిచేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్.. ఆయన మంచి రాజకీయ నాయకుడన్న చంద్రబాబు.. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు.. ఆయన లేకపోవడం దేశానికి తీరని లోటు.. బాధాకరం అంటూ చంద్రబాబు నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు.. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రధాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన విద్వత్తును ప్రదర్శించారని కెసిఆర్ కొనియాడారు.పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం అని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో రాష్ట్ర సాధనకోసం ఎత్తుగడలో భాగంగా నాటి టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పార్టీ కుదుర్చుకున్న పొత్తు నేపథ్యంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా వారి క్యాబినెట్ సహచరుడిగా పనిచేసిన గతాన్ని, డాక్టర్ మన్మోహన్ సింగ్ తో తనకున్న అనుబంధాన్నికేసీఆర్ స్మరించుకున్నారు. మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తుచేసుకున్నారు. ప్రధానిగా తెలంగాణ ఏర్పాటు సందర్భంగా వారందించిన మద్దతును, చేసిన కృషిని తెలంగాణ సమాజంసదాగుర్తుంచుకుంటుందని కేసీఆర్ అన్నారు.మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని కేసీఆర్ అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి..)

వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడు తూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా నూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియ లను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి..)

విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది.

ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. ఐ

నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# విద్యుత్ ఛార్జీలపై వైసీపి వీధిపోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది.ఞాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి..)

కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

- వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్27( వెలుతురు):**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

# శబరిమాత, శివాలయము మందిరం ప్రథమ వార్షికోత్సవమహోత్సవంకు హాజరైన ఏమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
క్రాంతి నగర్, శబరిమాత మరియు శివాలయము మందిరం యొక్క ప్రథమ వార్షికోత్సవమహోత్సవంకు విచ్చేసిన గౌరవ నీయులైన ఏమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు

# మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

- ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి
- నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం



**న్యూఢిల్లీ,డిసెంబర్27( వెలుతురు):**
భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

- దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు
- మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం
- సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావశంలో తీర్మానం

**న్యూఢిల్లీ,డిసెంబర్27( వెలుతురు):**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకున్నారు.ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమసంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూరదృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది. నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొంది.

# పక్కా వ్యూహాలతో తమిళ బీజేపీ ప్లాన్

**చెన్నై, డిసెంబర్ 27,డిసెంబర్ 27( వెలుతురు):**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే పక్కా వ్యూహాలతో ముందుకు వెళుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో డీఎంకే, ఏడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా తృతీయ కూటమిగా బరిలో నిలిచిన బీజేపీ.. అనుకున్న ఫలితాలను రాబట్టలేక చతికిలబడింది.తమిళనాడులో కొన్ని దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలే అధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయి. అందులోనూ డీఎంకే, ఏడీఎంకే ఈ రెండు ప్రధాన పార్టీలుగా కూటమిలుగా ఏర్పడి దశాబ్దాలుగా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలను కాదని మిగిలిన పార్టీలు కొన్ని కూటమిగా ఏర్పాటై అధికారాన్ని పొందాలని చూసినా అది సాధ్యపడలేదు. తమిళనాడులో అన్నాడీఎంకే బిజెపి 'బి' టీమ్ గా ఉందనేది పెద్ద చర్చ.. 2016-2021 మధ్య ఎడిఎంకే అధికారంలో ఉన్న ఐదేళ్లు బిజెపికి పూర్తి మద్దతుగా నిలిచింది. తమిళనాడులో ద్రవిడ పార్టీలను కాదని జాతీయ పార్టీలను ఆదరించిన పరిస్థితి గత నాలుగు దశాబ్ధాల కాలంలో ఎన్నడూ లేదు. ఐదేళ్లపాటు బీజేపీకి దగ్గరగా ఉందన్న కారణంగా ఏడిఎంకేకి పెద్ద నష్టమే జరిగింది.లోక్‌సభ ఎన్నికల్లో అన్నా డీఎంకేకి బిజెపి దూరంగా జరిగి తృతీయ కూటమి ఏర్పాటుచేసినా ఏమాత్రం ఫలితం తగ్గలేదు. ఇటీవల నటుడు విజయ్ సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత తమిళనాడులో రాజకీయ ముఖచిత్రం కొద్దికొద్దిగా మారుతోంది. విజయ్ పార్టీ విధానాలను ప్రకటించే క్రమంలో తమిళనాడులో ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలు మిత్రపక్షాలకు అధికార భాగస్వామి కల్పించలేదని తాము అధికారంలోకి వస్తే దాన్ని నెరవేరుస్తామని ప్రకటించడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. అటు ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న తిరుమావళవన్ సారధ్యంలోని విడుదలై చిరుత్తై కట్చి విజయ్ ప్రస్తావించిన అంశంపై ఆశగా ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే మరికొన్ని రాజకీయ పార్టీలు విజేయ్ తో కలిసి నడిస్తే ఒకవేళ అధికారంలోకి వస్తే తమకు కూడా అధికార భాగస్వామ్యం ఉంటుందన్న అభిప్రాయంలో ఉన్నాయి. ఇక్కడే బిజెపి తన వ్యూహానికి పదును పెట్టినట్టు తెలుస్తోంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేని ఓడించడమే లక్ష్యంగా




పొత్తులు ఉంటాయని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కే. అన్నామలై ప్రకటించారు.ప్రస్తుతం డీఎంకేలో భాగస్వామిగా ఉన్న వీసీకే కార్యకర్తలు అధికారంలో తమ పార్టీ భాగస్వామ్యం కావాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. డీఎంకే ప్రభుత్వంలో వీసీకేకి కూడా ప్రతినిథ్యంకల్పించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అధికారంలో తమకు భాగస్వామ్యం కల్పించాలని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వయంగా కోరినా ఫలితం లేకపోయింది. డీఎంకే మాత్రం ఈ డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల వరకు డీఎంకే తీరును ఎండగడుతూ వచ్చిన వీసీకే కీలక నేత ఆదవ్ ఆర్జున.. ఆ పార్టీని వీడారు.

ఆయన విజయ్‌కి సన్నిహితుడని.. త్వరలోనే ఆ పార్టీలో చేరుతారన్న ప్రచారం కూడా ఉంది. డీఎంకేలా కాకుండా అధికారంలో ఇతర పార్టీలకు భాగస్వామ్యం కల్పించే విషయంలో ఏడీఎంకే సానుకూలంగా ఉంది. అందుకే చిన్నాచితక పార్టీలు ఆ పార్టీ వైపు చూస్తున్నాయి.ప్రధాన ప్రతిపక్షమైన ఏడిఎంకే గురించి విజయ్ పెద్దగా ఎక్కడా మాట్లాడలేదు. దీంతో విజయ్ ఈసారి ఏడీటీఎంకేతో పొత్తు పెట్టుకోవడం దాదాపు ఖాయం అయిందన్న సంకేతాలు కూడా ఉన్నాయి.

అలాగే ఏడిఎంకే పార్టీకి దూరమైన దివంగత జయలలిత సన్నిహితురాలు శశికళ , శశికళ మేనల్లుడు దినకరన్, మరో బహిష్కృత నేత మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వం.. వీరందరిని మళ్లీ ఏడీటీఎంకు దగ్గర చేసేలా ప్రయత్నాలు ప్రచారం జరుగుతోంది. దీని వెనక బిజెపి ఉన్నట్టు తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటుడు విజయ్ పార్టీ.. ఏడీఎంకేతో పాటు ఆ పార్టీకి దూరమైన ఈ ముగ్గురు నేతలు కలిస్తే డిఎంకేని కచ్చితంగా ఢీకొట్టడం సాధ్యపడుతుందని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. ఈ దిశగా తెర వెనుక కమలనాథుల మంత్రాంగం నడుపుతున్నట్టు పొలిటికల్ సర్కిల్లో డిస్కషన్ జరుగుతోంది. బిజెపి నేరుగా డీఎంకేను ఢీకొట్టగలిగే పరిస్థితి లేనందున.. మూడో కూటమిగా వెళ్తే డీఎంకేకే మేలు జరుగుతుందని కమలనాథులు భావిస్తున్నారు. అందుకే డీఎంకేను కొట్టేందుకు బలమైన ప్రతిపక్ష కూటమికి సహకరించడం ద్వారా తాము అనుకున్నది సాధించొచ్చని కమలనాథులు భావిస్తున్నారు.

# డోలీలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు



**విశాఖపట్టణం, డిసెంబర్ 27( వెలుతురు):**
ఉత్తరాంధ్రా ఏజెన్సీ ప్రాంతాల్లో కనీస వైద్యం, మౌలిక సదుపాయాలు లేని వందల గ్రామాలు ఉన్నాయి. గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి తరలించాలంటే డోలీ కట్టాల్సిందే. ప్రాణాలు దక్కాలంటే పదుల కిలోమీటర్లు డోలీల్లో ప్రయాణించాల్సిందే. ప్రజల జీవన ప్రమాణాల దృష్ట్యా అభివృద్ధిని అంచనా వేస్తారు. అయితే ఆంధ్రప్రదేశ్ లోని పలు గ్రామాల్లో కనీసం వైద్య సదుపాయాలు లేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా మన్యం గ్రామాల్లో చిన్న పాటి వైద్యానికి సైతం డోలీ కష్టాలు తప్పవు. గిరిజన ప్రాంతాలలో జీవిస్తున్న వారు కనీస సదుపాయాలకు నోచుకోవడంలేదు. కనీస రహదారులు లేక జీవ పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్న కనీస వైద్య సదుపాయాలకు నోచుకోని వందల గ్రామాలు మన్యం ప్రాంతాల్లో ఉన్నాయి. వృద్ధులు, గర్భిణీలు..అత్యవసర చికిత్సలకు డోలీలనే ఆశ్రయించాల్సిన పరిస్థితులు నేటికీ కనిపిస్తున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారినా... కనీసం రోడ్లు వేయలేకపోతున్నారని గొంతులేని ఆ గిరిజనులు మౌనంగా ప్రశ్నిస్తున్నారు. కొండలు, గుట్టలు దాటి డోలీలపై బాధితులను మోస్తూ ప్రాణాలు నిలబెట్టేందుకు నిత్యం పోరాడుతున్నారు. ఉన్న ఒకటి అర మొబైల్ అంబులెన్స్ లు సరైన రోడ్డు సదుపాయాలు లేక గ్రామాలను చేరుకోలేకపోతున్నాయి. సరైన సమయానికి వైద్య సదుపాయాలు అందక నెలకు కనీసం 5-10 మరణాలు సంభవిస్తున్నాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏజెన్సీలోని 11 మండలాల్లో 244 గ్రామ పంచాయతీల పరిధిలో 3,915 గిరిజన గ్రామాలున్నాయి. వీటిలో 1,724 గ్రామాలకు మాత్రమే తారురోడ్డు సదుపాయం ఉంది. మిలిగిన 2,191 గ్రామాలకు ఎలాంటి రోడ్డు సదుపాయం లేదు. దీంతో ఏజెన్సీల్లోని గిరిజనులు కొండలు, కోనలు, వాగులు, వంకలు దాటుకుంటూ ఓ మహాయుద్ధమే చేసి బాహ్య ప్రపంచాన్ని చేరుకుంటారు. అనారోగ్య సమస్యలు, గర్భిణీలకు పురిటి నొప్పులు వచ్చినప్పుడు వీరి అవస్థలు వర్ణనాతీతం. రోగులను, గర్భిణీలను డోలీల్లో కొండ కోనల్లోంచి, ప్రమాదకరమైన దారుల్లో పదుల కిలోమీటర్లు మోసుకుని వచ్చి రోడ్డున్న ప్రాంతాలకు చేరుస్తారు. అక్కడి నుంచి అంబులెన్సుల్లో ప్రభుత్వ ఆస్పత్రులకు చేరుస్తారు. ఈ డోలీ ప్రయాణాల్లో చివరి వరకు చేరి ప్రాణాలు నిలబెట్టుకునే వారి శాతం తక్కువే. ఏజెన్సీలో నిత్యం ఏదో ప్రాంతంలో డోలీలు కనిపిస్తూనే ఉంటాయి. ఎన్నికల సమయాల్లో వచ్చి రోడ్డు వేస్తామని హామీలిచ్చి ఓట్లు వేయించుకునే నేతలు..ఎన్నికల తర్వాత మళ్లీ కనిపించరని గిరిపుత్రులు వాపోతుంటారు.రహదారుల సౌకర్యం లేకపోవడంతో గిరిజనులకు డోలీల మోతలు తప్పడం లేదు. పురిటి నొప్పులు వచ్చిన గర్భిణీలను, అస్వస్థతకు గురైన బాలింతలను, దీర్ఘకాలిక వ్యాధుల బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించాలంటే డోలీ కట్టాల్సిందేనని అంటున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ కష్టాలు ఎవరికీ పట్టడంలేదని వాపోతున్నారు. వర్షాకాలంలో తమ పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందని, కనీసం నిత్యావసరాలు కూడా తెచ్చుకోలేని పరిస్థితులు ఉంటాయని వాపోతున్నారు. తమ నుంచి ఆదాయం రావడంలేదనే ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తే గంజాయి సాగును అరికట్టవచ్చని చెబుతున్నారు. తమ ఆర్థిక పరిస్థితులు బాగాలేక చాలా మంది గంజాయి సాగు వైపు వెళ్తున్నారని, రోడ్లు, నీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తే తాము ఇతర ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు, పనులు చేసుకుంటామని అంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కనీసం రోడ్లు వేయించాయని కోరుతున్నారు.కూటమి ప్రభుత్వం గిరిజనుల డోలీ కష్టాలపై దృష్టి పెట్టింది. మన్యంలో పర్యటిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్...గిరిజన ప్రాంతాల్లో రహదారులకు నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలపై ఇటీవల సమీక్ష చేసిన సీఎం చంద్రబాబు...మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఆ దిశగా అధికారులు దృష్టి పెట్టి చర్యలు చేపట్టారు. ఏజెన్సీలో రోడ్డు, రవాణా సదుపాయాలు లేని గ్రామాలను గుర్తించి, ఆయా ప్రాంతాలకు రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రానున్న రోజుల్లో ఏజెన్సీలో డోలీ మోతలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. పార్వతీపురం మన్యంలో 77 ఏళ్లుగా సరైన రహదారులు లేని 55 గిరిజన గ్రామాల్లో రూ.36.71 కోట్లు ఖర్చు చేస్తూ 19 రోడ్లు...39.32 కి.మీ మేర నిర్మించి 3782 గిరిజన గ్రామాలకు డోలీ కష్టాలు తీర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంత్రులు రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నారు.దీంతో పాటు గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆసుపత్రులు నిర్మించి తమ ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు. చిన్నపాటి జ్వరం వచ్చినా కనీసం వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నామని గిరిపుత్రులు వాపోతున్నారు. ప్రైమరీ, సెకండరీ హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో విద్య కూడా అంతంత మాత్రమే. సరైన పాఠశాలలు లేక, పనిచేసేందుకు ఉపాధ్యాయులు ఆసక్తి చూపకపోవడం తో...గిరిజన గ్రామాలు చదువుకు దూరం అవుతున్నాయి. గ్రామాల్లో పాఠశాలలు అందుబాటులో లేక దూరప్రాంతాలకు తమ పిల్లలను పంపిస్తున్నామని వాపోతున్నారు.

# నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్

- మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**ప్రకాశం, డిసెంబర్ 27( వెలుతురు):**
నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం



పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్నారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు.

## జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని అన్నారు. జగన్ విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదించి.. నేడు వాటిపై ధర్నాలు చేయడం తుగ్లక్ చర్య అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు.

## వైసీపీ నిరసనలు...

కాగా.. కరెంట్ చార్జీల పెంపునకు నిరసగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాటకు దిగింది. విశాఖపట్నంలోని గురుద్వార్ జంక్షన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వరకు వైసీపీ నేతల పాదయాత్ర చేపట్టారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ నేతలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ నిరసన ర్యాలీలు చేపట్టింది. పులివెందుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారు.

# సంపాదకీయం..

## పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగంటింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చున వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి-మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

# మౌనమే మన్మోహన్ సమాధానం

- విమర్శలకు..పనితనంతో జవాబు
- చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబర్27 వెలుతురు:**

రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన ప్పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు. అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.

# మన్మోన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

- సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ
- విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం



**న్యూఢిల్లీ,డిసెంబర్27 వెలుతురు:**

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గ్టటెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశు పత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర

- బలమైన దేశంగా నిలబడేలా చర్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్27 వెలుతురు:**

భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహా రావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. 1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గ్టటెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణలు చెబుతుం టారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు మన్మోహన్ సింగ్. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు మన్మోహన్ సింగ్. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# మన్మోహన్‌తో విడదీయరాని బంధం

- ఇరుదేశాల బంధం బలోపేతం
- అగ్రరాజ్యం అమెరికా నివాళి

**వాషింగ్టన్,డిసెంబర్27 వెలుతురు:**

ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుం ది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీరజీని ఊాతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంతాపం...



**కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు:**
భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. దేశ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్ గా ఎన్నో కీలక పదవుల్లో విశిష్టమైన సేవలు అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో శుక్రవారం కార్పొరేటర్ తన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ ఛైర్మన్ గా విశిష్ట సేవలందించిన మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో కొత్త సంస్కరణలతో మన ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలను చేర్చారని గుర్తు చేశారు. భారతదేశం ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయిందని వారి మరణం పట్ల సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, భాస్కర్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, యాదగిరి, అగ్రవాసు, నాగేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, రవీందర్, మహేష్, సంతోష్ బిరాదర్, ఉమేష్, బషీర్, ఖలీమ్, జనార్దన్, నాగభూషణం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే దేశ అభివృద్ధికి కారణం...

### - బండి రమేష్



**కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు:**
భారతదేశం నేడు ఆర్థికంగా ఇంత పటిష్టంగా ఉండటానికి కారణం నాడు ప్రధానిగా ఆర్థిక మంత్రిగా రిజర్వు బ్యాంకు గవర్నర్ గా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచార%శీ% వ్యక్తం చేస్తూ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వనరులు పూర్తిగా అడుగంటి పోయిన పరిస్థితుల నుండి దేశం ఆర్థికంగా సగర్వంగా తలెత్తుకునే స్థాయికి చేరడం వెనక మన్మోహన్ సింగ్ కృషి ఎంతో ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు రమేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని శ్రీ. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటు



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దలు కీర్తిశేషులు మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి, కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ గారు చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు నిజాయితీ, మంచితనం, సమర్ధవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ గారిని చూసి నేర్చుకోవాలి. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ గారు.. అని మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారికి శ్రద్ధాంజలి కట్టించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి. రామన్ గౌడ్, ఉమామహేశ్వర్, రాజేంద్రప్రసాద్, రవీందర్, శివకుమార్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఓం ప్రకాష్, కృష్ణ, అఖిల్, పురుషోత్తం, అభిషేక్, జి ఆర్ సందీప్, శేఖర్, సుజాత, శివ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేటీఆర్ మధ్యంతర బెయిల్ పొడిగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 27( వెలుతురు):**
ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు: ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకులు అతను తన జ్ఞానం, భారతదేశ ఆర్థిక అభివృద్ధికి చేసిన అమూల్యమైన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి సంజీవరావు, లక్ష్మీనారాయణ, రేష్మ, రాజా ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు..

## పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి చంద్రారెడ్డి దిగ్భ్రాంతి



**కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు:**
ప్రముఖ ఆర్థిక వేత్త, దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 3 లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు ఆయన అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకులు, ఆయన తన జ్ఞానం, భారతదేశ ఆర్థిక అభివృద్ధికి చేసిన అమూల్యమైన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.భగవంతు రెడ్డి, కె.వి. రాజు, పి. ధర్మారావు.ఎమ్. అనంతరాములు, మారెళ్ళ శ్రీనివాస్, వనం ఆంజనేయులు, గుజ్జల శ్రీనివాస్ రెడ్డి, జి.బి. కన్నారావు, ఎస్.చంద్రయ్య, తాటి.కిరణ్, బి.ఎల్లారెడ్డి, ఎం కనక రెడ్డి, సుదర్శన్ పద్మశాలి, జి.వసంత రెడ్డి, యాదగిరి మేస్త్రి, శరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## భారత ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన దార్శనికుడు మన్మోహన్ సింగ్.. గాలి బాలాజీ..

**కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు:**
భారత దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన దార్శనికుడు మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని టిపిసిసి కార్యదర్శి, కోఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ అన్నారు. భారతమాత ముద్దబిడ్డ, ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణాన్ని చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వారు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ ఆర్బిఐ డైరెక్టర్, ఆర్బిఐ గవర్నర్, ఆర్థిక శాఖ కార్యదర్శి, ఆర్థిక మంత్రి, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకునిగా, భారత దేశం ప్రధానమంత్రి గా కష్టకాలంలో దేశాన్ని ఆర్థిక ఆర్థిక మాధ్యమం నుండి ఆర్థిక అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన మార్గదర్శకుడు, నిరాడంబారుడు, నిస్వార్ధపరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామారావు, సాంబశివరావు, వెంకటేశ్వర్రావు, రాజేష్ గౌడ్, పి. అర్ నాయుడు, మణి గౌడ్, లడ్డు సాయి, కెపిహెచ్బి కాలనీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భార్గవ్, శివ, షణ్ముఖ సాయి, అంజి, ప్రసాద్, తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, కంట్రోలర్స్ స్వచ్ఛందంగా పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించారు.



# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు:**
ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మన్మోహన్ సింగ్ (92) మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శులు చరణ్ కౌశిక్ యాదవ్, జగదీష్ లుదమన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొని సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించారని, దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో ఒకరని అన్నారు. దేశ ఆర్థిక చరిత్రనే మలుపు తిప్పిన నాయకుడని, చారిత్రాత్మక మైన ఎన్నో పథకాలు మన్మోహన్ సింగ్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని, జాతీయ ఉపాధి హామీ పథకం ఆయన హయాంలోనే పురుడుపోసుకుందని అన్నారు. విద్యాహక్కు చట్టం, సమాచారహక్కు చట్టం, జాతీయ ఆహార భద్రతా చట్టం, ఆధార్ కార్డు, వివిధ పథకాల్లో లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ వంటి విధానాలను ఆయన సర్కారే అమలు చేసిందన్నారు. మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలకుగాను భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.. మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి డిసెంబర్ 27 వెలుతురు:
భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన మెన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిన పెట్టిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేత బందీగ నర్సింహ, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షాద్ సోను, ఎం.శ్రీనివాస్, నరేష్, ఆలీమ్, ఖాదర్, రుక్ మొద్దీన్, అక్రమ్, జమీర్, శంకర్ గౌడ్, సోహెల్, జమీల్, ముస్తఫా, లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించిన యంగలి గోపి గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:** హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 37వ జాతీయ పుస్తక ప్రదర్శన (హైదరాబాద్ బుక్ ఫెయిర్)ను ది జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ దక్షిణ భారత కో ఆర్డినేటర్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంగలి గోపి గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తక ప్రదర్శనలో వివిధ స్టాళ్లను పరిశీలిస్తూ పుస్తకాల ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "పుస్తకాలు మన జ్ఞానం, అవగాహనలను పెంచడమే కాకుండా సమాజ మార్పు కోసం పునాదులు వేస్తాయి. నేటి యువతకు పుస్తక పఠనం అలవాటు ఎంతగానో అవసరం. చదవడం ద్వారా మన జీవితాలను గాడిలో పెట్టుకోవడం మాత్రమే కాదు, సమాజానికి తోడ్పడే గొప్ప ఆలోచనలకూ రూపకల్పన చేయవచ్చు. ఈ బుక్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు పాఠక లోకాన్ని ప్రోత్సహించడానికి గొప్ప వేదికగా నిలుస్తాయి" అని తెలిపారు. అంతేకాక, పుస్తక ప్రదర్శనలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క పుస్తకాన్ని కొనుగోలు చేసి చదవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రదర్శనలో విద్యార్థుల కోసం ప్రత్యేక రాయితీలు, స్టాళ్లలో లభ్యమవుతున్న పుస్తకాల విషయక సమాచారం తనకు చాలా ఆకట్టుకున్నాయన్నారు. ఈ సందర్భంగా పలువురు బుక్ స్టాల్ నిర్వాహకులతో మాట్లాడి, పుస్తక ప్రచారానికి సంబంధించిన అంశాలను చర్చించారు. గౌడ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శశి కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అందరికీ పుస్తకాల ప్రాముఖ్యతను గుర్తుచేసే ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రంగారెడ్డి జిల్లాలో కోళ్లకు వ్యాప్తి చెందిన వింత వ్యాధి

- జిల్లా లోని యాచారం మండలంలో కోళ్ల కు వింత వ్యాధి
- నిత్యం మృతువాత పడుతున్న కోళ్లు
- కోళ్లు వింత వ్యాధి బారిన పడి మృత్యువాత పడుతున్నాయని అవేదన
- అధికారులు చర్యలు తీసుకోవాలని కోళ్ల యజమానుల డిమాండ్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా పలు మండలల్లో ఉన్న కోళ్ల ఫారాల్లో వింత వ్యాధి లక్షణాలతో వందలాది కోళ్లు మృత్యువాత పడుతున్నాయి, దీంతో కోళ్ల పెంపకం దారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఎప్పుడు ఎలాంటి నష్ట పరిహారాన్ని ప్రకటించిన దాఖలాలు లేవని కోళ్ల పరిశ్రమ వర్గాలు ఆరోపిస్తున్నారు, ఇది ఇలావుండగా రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో కోళ్ల ఫారం లో ఉన్న కోళ్ల కు వింత వ్యాధి సోకింది, దీంతో వేలాది కోళ్ల మృతువాత పడి కోళ్ల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారు, ఈ వింత వ్యాధితో చనిపోయిన కోళ్ల యజమానులు శ్రీనాథ్ రెడ్డి.జంగయ్య లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ప్రతి రోజు వందలాది కోళ్ల మృతి చెందుతూ ఉంటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కోళ్ల కు వస్తున్న వింత వ్యాధి లక్షణాలు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు, అలాగే బాధిత కోళ్ల యజమానులకు ప్రభుత్వం తరఫున నష్ట పరిహారాన్ని అందించాలని శ్రీనాథ్ రెడ్డి. జంగయ్య లు డిమాండ్ చేస్తున్నారు, అలాగే కోళ్ల ఫారం లో కోళ్లకు వస్తున్న వింత వ్యాధి ప్రస్తుతం యాచారం మండలం లో ఉంది, ఈ వ్యాధి ఇతర మండలాలకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వెంటనే అధికారులు అప్రమత్తం కావాలని అంతే కాకుండా ప్రస్తుతం యాచారంలో ఉన్న కోళ్ల ఫారంలోని కోళ్లకు సంబంధించిన వ్యాధి ని నివారించాలని కోళ్ల పెంపకం దారులు డిమాండ్ చేస్తున్నారు, గతంలో కోళ్ల పెంపకంలో భాగంగా కోళ్ల కు గంబోర వ్యాధి బారిన పడి ఆర్థికంగా దెబ్బ తిన్న వారు ఇప్పుడు ఈ వ్యాధి బారిన పడి మృత్యువాత పడుతున్న కోళ్ల దారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు, ముఖ్యంగా కోళ్ల పెంపకంలో ఉన్న వారు ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో చాలా చోట్ల కోళ్ల పెంపకంలో షెడ్ల ను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా జీవనం సాగిస్తున్నారు, అయితే ప్రస్తుతం కోళ్ల పెంపకంలో వస్తున్న కోళ్ల వ్యాధి కారణంగా నిత్యం వేలాది కోళ్ల మృతు వాత పడుతున్నాయాన్నారు, ప్రస్తుతం కోళ్ల పెంపకంలో కోళ్ల కు వస్తున్న వింత వ్యాధి జిల్లలో వ్యాప్తి చెంద కుండా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోళ్ల పెంపకందారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కోళ్ల పెంపకం దారులు జిల్లా లో బారీగానే ఉన్నారు, జిల్లాలోని యాచారం మండలంలో ఉన్న కోళ్ల ఫారంలో కోళ్ల ఉన్న సమస్య జిల్లా లో పెరగ కుండా తగు చర్యలు తీసుకోవాలని కోళ్ల పెంపకం దారులు డిమాండ్ చేస్తున్నారు,

## మహిళలకు జనాభా దామాషా ప్రకారం

# రాజకీయాల్లో వాటా కల్పించాలి

## - ఎల్ రమణ

**పురుషాధిక్య సమాజంలో మహిళలు రాణించడం గొప్ప విషయం: ఈరావత్రి అనిల్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:** జనాభా దామాషా ప్రకారం మహిళలకు రాజకీయాల్లో వారి వాటాను వారికి కేటాయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యే మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్రి అనిల్ ముఖ్య అతిథులుగా పాల్గొని శుక్రవారం తెలంగాణ పద్మశాలి మహిళా సంఘం విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను నారాయణగూడ పద్మశాలి భవన్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకి వారి జనాభా ప్రకారం రాజకీయవాట మరియు నిధులు కేటాయించాలని కోరారు మహిళలు ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని మరింత ప్రోత్సహించాల్సిన



అవసరం ఉందన్నారు.

దేశ జనాభాల యాభై శాతం ఉన్నారని వారి జనాభా ప్రకారం వారి వాటా అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలి ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కవర్త మురళి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప సదాశివ్, పుట్టా పాండురంగయ్య గుర్రం శ్రావణ్, పోరండ్ల శారద, చిన్ని రాకేష్ అంబటి శ్రీనివాస్, బొమ్మ రఘురాం నేత, తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

- రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు

**హైదరాబాద్,డిసెంబర్ 27( వెలుతురు):** పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం దేశ ప్రజలకు తీరని లోటు

### - బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:** ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగం గౌడ్ మట్లాడుతూ దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు.సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ గారికి దక్కుతుందన్నారు.విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు.దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.మన్మోహన్ సింగ్ గారి చిత్తశుద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావం మనందరికీ స్పూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు బీసీ సంక్షేమ సంఘం ద్వారా ప్రగాఢ సానుభూతి తెలయజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ ఛైర్మన్ రవీందర్ నాయక్, సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

# బీడీఎల్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం

- పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**వెలుతురు, వనస్థలి పురం, డిసెంబర్ 27** హయత్ నగర్ డివిజన్ లోని బీడిఎల్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో శుక్ర వారం వెల్ నెస్ హాస్పిటల్ ఏర్పాటు చేసినా ఉచిత వైద్య శిభిరం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ నెస్ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిభిరం లో జనరల్ చెక్ అప్,బీపీ, షుగర్ లకు సంబంధించి పరీక్షలు నిర్వహి0 చారు, కాలనీ వాసుల%శీ%దరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్. ఇర్ఫాన్ (ఆర్థో సర్జన్ ), డాక్టర్,సన ,బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి ,బీడీల్ కాలనీ ప్రధాన కార్యదర్శి అచ్చి రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు పంపిణీ చేసిన హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్



**పెద్ద అంబర్పేట్ వెలుతురు డిసెంబర్ 27:** చలికాలంలో తెల్లవారుజామునే లేచి పట్టణాన్ని అందంగా ముస్తాబు చేసే పెద్ద అంబర్పేట్ కు చెందిన మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు పంపిణీ చేసి తన ఉదారవాదాన్ని చాటుకున్నారు హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ చలిలో తెల్లవారుజామున మూడు గంటల నుంచి వీధుల్లో చేరే మా యొక్క సమస్యను తెలుసుకొని మాకు సెటర్లు పంపిణీ చేసినందుకు హర్షం వ్యక్తంచేశారు న్యాయవాది భాస్కర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# ఘనంగా పార్శ్వనాథుని పాద ప్రతిష్టాపన కార్యక్రమం





**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 27:**
మండల కేంద్రమైన కొల్చారంలో ప్రసిద్ధ 23వ జైన తీర్థాంకరుడు పార్శ్వనాథుని మంగళ పాద ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రసన్న సాగర్ మహారాజు ప్రేరణ, ఆశీర్వాదంతో కొల్చారం లోని వీరభద్ర ఆలయ ప్రాంగణంలో 1984లో పార్శ్వనాథుడు బయల్పడిన ప్రదేశంలో జైనమతస్తుల ఆధ్వర్యంలో పార్శ్వనాథుని పాద ప్రతిష్టాపన కార్యక్రమానికి పూనుకున్నారు. నరేందర్ జెన్ విజయ్ ఇచ్చిన నక్ష ప్రకారం గద్దెను, ఛత్రి ఆకారంలో గోపుర నిర్మాణం చేశారు. శ్రీమాన్ కన్యాల గంగా లాల్, శాంతి లాల్, మనోజ్ జాంత్రి వారి కుటుంబం రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందించగా, కేవలం 25 రోజులలో నిర్మాణ పనులు పూర్తి చేశారు. కాగా శుక్రవారం పండితులు దామోదర్, రాజు ప్రత్యేక పూజలు, పుణ్యాహవాచనం, మంగళ పాద ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జైనులు స్థానిక ప్రజలతో కలిసి పార్శ్వనాథునికి మంగళ హారతులు, ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. పార్శ్వనాథుని పుణ్య పాదాల దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అజయ్, సుమేర్ చంద్ పాండ్య, గ్రామ పెద్దలు కరెంటు రాజా గౌడ్, వడ్ల ప్రభాకర్, నింగొల్ల చెన్నయ్య, ఆశన్న గారి అంజయ్య, పాంద్ర వెంకటేశం, అరికెల నాగరాజు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మహిళ మృతి



బూలి ఫైల్ ఫోటో

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 27:**
ప్రమాదవశాత్తు విద్యుదాఘాదానికి గురై మహిళ మృతి చెందిన ఘటన శు క్రవారం సంగాయిపేట తండాలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని సంగాయిపేట తాండాకు చెందిన గుగులోతు బూలి(28) శుక్రవారం తెల్లవారుజామున స్నానానికి వేడి నీళ్లు పెట్టడానికి ఎలక్ట్రిక్ హీటర్ ఆన్ చేసింది. ప్రమాదవశాత్తు హీటర్ కు చేయి తగలడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మరణించింది. మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. మృతురాలు భర్త శివ ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.?

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు...

- మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు..
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోడి సి ఎం ఎస్ చైర్మన్ శివ కుమార్, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు మైనంపల్లి ఆర్థిక సహాయం

- జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు పరామర్శ
- ఎస్సై సాయికుమార్ కుటుంబానికి సైతం కాంగ్రెస్ పరామర్శ





**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 27:**
మండల పరిధిలోని కిష్టాపూర్ లో రెండు రోజుల క్రితం ఫ్లెక్సీ కారణంగా విద్యుదాఘాతానికి గురై గ్రామానికి చెందిన యువకులు ప్రసాద్, నవీన్ మరణించిన సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం కిష్టాపూర్ గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదం జరిగిన చోటును పరిశీలించారు. జరిగిన ప్రమాదానికి చింతిస్తున్నానన్నారు. మృతుల తల్లిదండ్రులను ఓదార్చారు. తన వంతుగా ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. ప్రభుత్వం తరఫున సహాయం అందేలా కృషి చేస్తానన్నారు.

### ఎస్సై కుటుంబానికి పరామర్శ...

మండల కేంద్రమైన కొల్చారం గ్రామాన్ని సందర్శించి రెండు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన భిక్కనూరు ఎస్సై సాయికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి సాయికుమార్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టీపీసీసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, నాయకులు శ్యామ్, కోళ్ల సత్యం, మండల కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, దేవన్న గారి శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు..



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని, భారత మాజీ ప్రధాని, మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం అని పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారని, ఆయన మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, టిపిసిసి ఎస్ సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.జగదీశ్వర్ రెడ్డి, రవీందర్ చౌహాన్, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ మైనోద్దిన్ పటేల్, మాజీ యం.పి.పి.ప్రియాంక గుండారెడ్డి, నాగిశెట్టి, ఖాసింపూర్ రాజు, రమేష్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జమిలాలోద్దిన్, సుభాష్ రెడ్డి,ఇమామ్ పటేల్, సోమప్ప, హన్మంత్ రెడ్డి, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

**- సుర్వి యాదయ్య గౌడ్**



**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 27:**
తెలంగాణ రాష్ట్రమంతటా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని శుక్ర వారం నగరంలోని మాహత్మ గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అంద చేశారు,ఈ సందర్భంగా మెహదీ పట్నం లంగర్ హౌస్ మహాత్మా గాంధీ ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ,ఈ సందర్భంగా తెలంగాణ సర్పంచ్ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యదయ్య గౌడ్ మాట్లాడుతూ మాహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచులను గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా సంవత్సరం పాటు ఇబ్బందులకు గురిచేస్తుందని అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని యాదయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు,కొంతమంది సర్పంచుల కుటుంబాలు చిన్నాభిన్న అయి అనేక మంది సర్పంచులు వడ్డీలు కట్టలేక అప్పులు ఇచ్చిన వారితో వేధింపులకు గురవుతున్నారనీ ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లు ఇవ్వాలని కోరుతున్నామనీ యాదయ్య గౌడ్ తెలిపారు , అదేవిధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు,ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అని చెపుతూ సర్పంచ్ లను మభ్య పెట్టడం ప్రభుత్వానికి తగదు అన్నారు,ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ బిల్లులు మంజూరు చేసీ సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య , ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య గణేష్ ,నవీన్ కుమార్ పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్,బాషబోయిన ఉప్పలయ్య లాగ్గాని రమేశ్ ,పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు



**చండూర్ వెలుతురు డిసెంబర్ 27:**
శుక్రవారం రోజున చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం అద్వర్యం లో " శ్రీ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్సింగ్ పరపరమ పదించిన సందర్భంగా ఇందిరా గాంధీ చౌరస్తాలో శ్రద్ధాంజలి గతించి ఘనంగా నివాళులర్పించి ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దోటిసుజాత వెంకటేష్ యాదవ్, నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మంచుకొండ సంజయ్,మాజీ సర్పంచ్ మల్లేశ్,సాపిడి రాములు, గండు వెంకట్ గౌడ్,చొప్పరి వెంకన్న, ఇరిగి రాజు, నెర్లకంటి రవి, నాతాల విష్ణు వర్ధన్ రెడ్డి,కట్ట భిక్షం,మేకల సాగర్ రెడ్డి,కల్మికొండ మల్లేష్,సోము లింగస్వామి,కురుపాటి శేఖర్,రామ్మూర్తి,భూతరాజు దశరథ, గండూరి జనార్ధన్,కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య, బెల్లకొండ శేఖర్,చొప్పరి రాజు ,చంద్రశేఖర్, అహ్మద్,మాస కృష్ణ,ఇరిగి వెంకటేశం,శ్రీను,కర్నాటి సైదులు, గంటేకంపు అశోక్, బుషిపాక శంకర్,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు

## హజ్రత్ ఖ్వాజా బండే నవాజ్ దర్గాను దర్శించుకున్న బి ఆర్ ఎస్ నాయకులు...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో గల ప్రసిద్ధిగాంచిన హజ్రత్ ఖ్వాజా బండే నవాజ్ దర్గాను శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, డీలర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, శేఖపూర్ మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి పెద్దేముల్, మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, స్థానిక గుత్తేదారు మాధవ్ రావ్ తదితరులు దర్శించుకొని చాదర్ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సిఏ తుది ఫలితాలలో ఆల్ ఇండియా లెవెల్ 37 ర్యాంకు సాధించిన లిఖిత..

- విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా సంస్థ నిన్న విడుదల చేసిన సిఏ తుది ఫలితాలలో దేశస్థాయిలో 37 వ ర్యాంకు సాధించిన జహీరాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారస్తుడు చిద్రి ఉమా హనుమాన్ గుప్తా దంపతుల కుమార్తె చిద్రి లిఖిత కు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు క్యాంపు కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జహీరాబాద్ కి గర్వకారణమని శాసనసభ్యులు అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. జహీరాబాద్ లో సిఏ కోర్సుపట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలని లిఖితకు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, తులసీదాస్ వ్యాపారస్తులు నీలా రాజేశ్వర్, చిద్రి లక్ష్మణ్, లిఖిత తండ్రి హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు, మీడియా మిత్రులు



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని ఎస్ వి కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన తాటికొండ శ్రీధర్ నాగలక్ష్మి వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు, మీడియా మిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ 17వ వార్డ్ కౌన్సిలర్ చిట్టిబాబు, ఠాకూర్, శీను, ఉలవల్ల సత్తి, వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సెలింగ్ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్, ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎల్ మమత, స్టేట్ ఎగ్జిబిలిటీ మెంబెర్ ఉమా, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ఆకాష్ సూర్యవంశీ, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జగత్ కృష్ణ , సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోయిని శేఖర్, చింత శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సంగీత, జహీరాబాద్ నియోజకవర్గం ప్రెసిడెంట్ జానారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, కోశాధికారి యాదమ్మ, సంగాడి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ విజయ వట్పల్లి, ప్రెసిడెంట్ నాగరాజు, మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల కేంద్రానికి చెందిన ఆర్కే ట్రాన్స్పోర్ట్ ఓనర్ ఎండి.రహేమత్ అలీ కూతురు మాజీ ఎంపీపీ ఎండి.షౌకత్ అలీ మేన కోడలి వివాహం గురువారం రాత్రి హైదరాబాద్ లోని బండ్లగూడ ఓఆర్ ప్యాలేస్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి,హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఎండి.షాకీర్ అలీ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధానికి ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ స్మృతి నివాళిలు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు డిసెంబర్ 27:**
మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణాన్ని చింతిస్తూ అశ్రునివాలు అర్పిస్తూ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం ప్రకటిస్తూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి దేశానికి చేసిన సేవలు గుర్తుచేస్తూ ఘన నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి ఆర్థిక శాఖ మంత్రిగా, రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా , దేశప్రధానిగా ఈ దేశానికి చేసిన సేవలు గొప్ప పునాదులు వేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కడి చంద్రారెడ్డి , డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కరెంటొతు బిక్షపతి నాయక్, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్, రాసమల్ల యాదయ్య,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాచకొండ లింగస్వామి, రాచకొండ శ్రీనివాస్, ఏర్పుల సుదర్శన్, మాజీ సర్పంచ్ జరుపుల కవిత జగన్, కరెంటోతూ రవీందర్ నాయక్, పానుగోతు బాలు నాయక్, రత్తుపల్లి యాదయ్య, కొల్లోజు భాగ్యమ్మ, రాచకొండ రమేష్ బాబు,యువజన కాంగ్రెస్ నాయుకులు ఉప్పల నాగరాజు, నాతి లక్ష్మణ్ గౌడ్, సింగం కృష్ణ, చిలువేరు అంజయ్య, బల్గూరి శివ, గొల్లూరి నవీన్, చిలువేరు నరసింహ, జక్కల శ్రీశైలం యాదవ్, శ్రీ రాములు ,చిలువేరు బిక్షమయ్య, నేనావత్ లక్ష్మణ్, కడారి శంకరయ్య, బద్దుల పెంటయ్య, గుండమల్ల బలరాం, కట్ట రాములు, కరెంటోతూ రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత లక్ష్మణ్ కు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు వినతి




**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 27:**
చౌటుప్పల మండల త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు,మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్ కే లక్ష్మణ్ ను హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర ఆఫీసులో కలిశారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఓ.ఆర్.ఆర్. నుండి 28 కి.మీ బదులుగా 40 కిలోమీటర్లకు మార్చాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ త్రిపుల్ అర్ అలైన్మెంట్ వలన చౌటుప్పల్, భువనగిరి,గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని, హెచ్ఎండిఏ పరిధిలో గల ప్లాట్లు, ఇండ్లు కూడా నష్టపోతున్నామని, గతంలో మా భూములను వివిధ రకాల గవర్నమెంట్ ప్రాజెక్టులకు ఇచ్చి కోల్పోయామని, ఇప్పుడు మళ్లీ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో ఉన్న భూమిని కోల్పోతున్నాము. తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డు మీద పడుతున్నామని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ గతంలో ప్రియాంక గాంధీ , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా త్రిబుల్ ఆర్ బాధిత రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, దక్షిణ భాగములాగా ఉత్తరభాగం కూడా 40 కిలోమీటర్ల కు మార్చాలని అన్నారు. అలైన్మెంట్ గురించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి అలైన్మెంట్ ని మార్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భూనిర్వాసితులు ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి, నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, రాములు గౌడ్, చింతల ప్రభాకర్ రెడ్డి,బొమ్మిరెడ్డి ఉపేందర్రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్ రెడ్డి, జాల నరసింహా యాదవ్,జాల వెంకటేష్ యాదవ్, గుండె బోయిన గాలయ్య యాదవ్, వేణు యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం అమలులో మన్మోహన్ సింగ్ పాత్ర క్రియాశీలకం

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్




**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 27:**
మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదింప చేయడంలో అప్పటి ప్రధాని మన్మహన్ సింగ్ క్రీయాశీలకపాత్ర పోషించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వ్యవసాయ కార్మికులకు చేతి నిండా పని కల్పించాలనే లక్షంతో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాలని దేశ వ్యాప్తంగా వామపక్షాలు పోరాడుతున్న తరుణంలో యూ పి ఎ ప్రధాన మంత్రి గా దేశంలోనే అన్ని రాజకీయ పార్టీల మద్దుతును కూడగట్టి మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేయడం ద్వారా కోట్లాది మంది వ్యవసాయ కూలీలకు ప్రయోజనం కల్పించడంలో మాజీ ప్రధాని క్రియాశీలక పాత్ర పోషించారని వారి సేవలను కొనియాడారు. వ్యవసాయ రంగం పనులపై ఆధార పడి జీవించే వ్యవసాయ కూలీలకు యాంత్రికరణ అభివృద్ధి తో వ్యవసాయ యంత్రాలు వచ్చిన తర్వాత పని దొరుకక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిన పరిస్థితుల్లో గ్రామీణ వ్యవసాయ కూలీలకు చేతినిండా పని కల్పించడానికి వచ్చిన పథకం ఉపాధి హామీ పథకం అని, ఉపాధి పనుల ద్వారా కోట్లాది రూపాయల పనులు జరుగుతున్న సందర్భంగా, ఉపాధి కూలీల సంఖ్య పెరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ 500 రూపాయలు ఇవ్వాలని, ఇందుకోసం కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంచడం ద్వారానే మన్మోహన్ సింగ్ కు నిజమైన నివాళి అని ఉపాధి హామీ పథకం పరిరక్షణ వ్యవసాయ కూలీలు సమరశీల పోరాటలకు సిద్ధం కావాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ నాయకులు పైడిపల్లి రాజు, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నిరందించకపోతే రైతులతో కలిసి చలో రేవల్లి కార్యక్రమం చేపడతాం...

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ పల్లి శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 27:**
కరీంనగర్ రూరల్ గ్రామాల్లో సాగునీటి కష్టాలు తో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ, చివరి ఆయకట్టు వరకు నీరందించక పోతే రైతులతో కలిసి చలో రేవల్లి( రెగ్యులేటర్ పాయింట్) వద్దఆందోళన కార్యక్రమ%శీ% చేపడుతమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శుక్ర వారం రోజున జిల్లా కార్యలయంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ రూరల్ మండలంలోని 17 గ్రామాలకు నీరు అందించే డి 89,94 కాలువ ద్వారానే రైతులకు సాగు జరుగుతుందన్నారు. ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు నీరు అందక గత కొన్ని సంవత్సరాల నుండి పంట పొలాలకు నీరు అందక వేల ఎకరాలుఎండిపోతున్నాయాన్నారు. ఈ విషయం పై అనేక సార్లు అధికారులకు ,ప్రభుత్వనికి, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్న రైతులకు జరగాల్సిన న్యాయం జరగడం లేదన్నారు. పంట పొలాలకు అందవలసిన నీరు అందక రైతులు ఇబ్బంది పాలవుతున్నారన్నారు. ప్రస్తుతం సంవత్సరమైన నీరు అందుతుందనే ఆశతో వరి నార్లు వేసుకున్న రైతులకు తీవ్ర నిరాశే కలుగుతుందని, ఇప్పటివరకు కూడా చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదని, ఇప్పటికైనా ఆయకట్టు చివరి వరకు నీరును అందించాలని తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ నుండి వస్తున్న నీటిలో ఎగువ రైతులు అధిక నీటిని వాడుకోవడం వల్ల, ప్రజాప్రతినిధుల ఒత్తిడి వల్ల డి 89 94 కాలువకు అందవలసిన నీరు అందడం లేదన్నారు. చివరి ఆయకట్టు గ్రామాల రైతులు పంట పొలాలు వేసుకొని నీరు అందక రైతులు నష్టాల పాలవుతున్నారని, పంట పొలాలను ఎండిపోతున్నాయని, చివరికి పశువుల మేతకు పంటలను వదిలి వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించాలని , లేకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# లోన్ డబ్బుల కోసం యువతికి వేధింపులు

- ఇద్దరు రికవరీ ఏజెంట్ల అరెస్ట్

**తిరుపతి,డిసెంబర్27( వెలుతురు):**
సూళ్లూరుపేటలో లోన్ డబ్బులు కట్టాలని యువతిని వేధింపులకు గురి చేసిన ఇద్దరు రికవరీ ఏజెంట్లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మీడియాకు వివరించారు. సూళ్లూరుపేటకు చెందిన యువతి హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేస్తోంది. ఆరు నెలల క్రితం ఆమె ఫినబుల్ యాప్లో లోన్ తీసుకున్నట్టు తెలిపింది. సమయానికి ఈఎంఐ చెల్లించకపోవడంతో తన ఫొటోలను అసభ్యకరంగా మార్చి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తామని రికవరీ ఏజెంట్లు బెదిరించారు. బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులకు ఫోన్ చేసి డబ్బులు కట్టలేదని దూషించారు. అంతటితో ఆగకుండా ఆమె సోదరుడికి కొన్ని న్యూడ్ ఫొటోలు కూడా పంపించారు. ఏజెంట్ల వేధింపులు తాళలేక యువతి పోలీసులను ఆశ్రయించింది. స్పందించిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నాన్ బ్యాంకింగ్ ÷నాన్స్ కంపెనీల వద్ద రుణాలు తీసుకొనే సమయంలో జాగ్రత్త అవసరమని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఫినబుల్ లోన్ యాప్పై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేశామన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసిన అనంత చంద్ర శేఖర్ గౌడ్



**చండూర్ వెలుతురు డిసెంబర్ 27:**
చండూరు మున్సిపాలిటీ అంగడిపేట గ్రామానికి చెందిన శ్రీమతి మారగోని సునీత పరమపదించడం జరిగింది వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 10000/- రూపాయలు విరాళం అందించిన అనంత చంద్ర శేఖర్ గౌడ్ .. ఇట్టి కార్యక్రమంలో కోడి శ్రీనివాసులు నల్లగంటి మల్లేష్ ,గుండూరి జనార్దన్ , కల్లెట్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞ పౌండేషన్ అధ్వర్యంలో 2025 కాలమానని (క్యాలాండర్) ఆవిష్కారం



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్ 27:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో యజ్ఞ పౌండేషన్ అధ్వర్యంలో 2025 కాలమానని (క్యాలాండర్) ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షుడు పాలెం వెంకటేష్ మాట్లాడుతూ యువతలో మార్పు రావాలి. స్వామి వివేకానంద ఆశయ సాధనలో యువత ముందుకు నడవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దం యాదయ్యా,ఉష్కాగుల సాయి బాబా,చిలివేరు రాజు, గంజి వెంకటేశం,గొల్లూరి శ్రీశైలం,బాల్గురి శివ, రాములు, రాకేష్, మహేష్, అరవింద్, మచ్చేందర్, సందీప్, భిక్షం, నవీన్, లచ్చయ్య, వెంకేయ్య తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ పాత హనుమాన్ దేవాలయంలో పై కప్పు పెచ్చులుడిన సంఘటన

- ఏలాంటి ప్రమాదం జరుగలేదు



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 27**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని హనుమన్ పాత దేవాలయం లో పై కప్పు పెచ్చులు ఊడిపడిపోయిన్నాయి. ఈ సంఘటన లో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. అయితే విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే స్పందించి స్థానిక కార్పొరేటర్ కళ్ళెం జీవన్ రెడ్డి కీ సమాచారాన్ని అందించారు. ఆయన వెంటనే స్పందించి పాత హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి జరిగిన ఘటనపై ఆరా తీశారు, అనంతరం దేవాలయంలో పై కప్పు పెచ్చులు ఊడిపడి ఉన్న సిమెంట్ ముద్దాలను పరిశీలించారు, రాత్రి సమయంలో జరిగిన ఈ సంఘటన లో ఏలాంటి ప్రమాదం లేదని అయిన దేవాలయం లో ప్రమాదం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన నిర్ణయించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అధికారులను కలిసి దేవాలయం అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు,

# వైకుంఠ ద్వార దర్శనాలకు మాత్రమే అనుమతి

**తిరుమల, డిసెంబర్ 27( వెలుతురు):**



జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించింది. భక్తులకు కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులు తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కోరారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్ఆర్ఐ, మొదలైన విశేష దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని, వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో ప్రతి రోజూ 3.50 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని అన్నారు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవాలన్నారు.

# బిజెపిని మరింత బలోపితం చేసే దిశగా నూతన పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు...

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్నికల అధికారి కళ్లెం వాసుదేవ రెడ్డి....



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 27:**
భారతీయ జనతా పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరుగుతుందని, పోలింగ్ బూత్ పటిష్టత కోసం మరింత దృష్టి సారిస్తున్నామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్నికల అధికారి కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. సంఘటన పర్వ్ 2024లో భాగంగా కరీంనగర్లోని సెంట్రల్, సౌత్ జోన్లలో 50, 11 డివిజన్లో బూత్ కమిటీల ఎన్నికల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయా డివిజన్ల పోలింగ్ బూత్ నిర్మాణం కోసం స్థానిక నాయకుల అభిప్రాయాలతో నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. 144 పోలింగ్ బూత్ కు కొత్తకొండ అరుణ్ ,304 కు అడ్ల విక్రం




రెడ్డి 305 కు కాచం చంద్రశేఖర్ ,306 కు కోట్ర తిరుమల పటేల్, 307 కు గుర్రం శ్రీయజ్ఞ గౌడ్ 308 కు గోలి సురేష్ లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 290 బూత్ అధ్యక్షుడిగా మంద మహేష్ , 390 బూత్ అధ్యక్షుడుగా కనకం సన్నీ ,288 బూత్ అధ్యక్షుడిగా ఏ విజయ భార్గవ్ ,289 బూత్ అధ్యక్షుడిగా జి కనకరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి సమావేశాల్లో మాజీ మేయర్ డి శంకర్, కార్పొరేటర్ కొలిపాక అంజయ్య, సెంట్రల్, సౌత్ జోన్ కన్వీనర్ లు తణుకు సాయి కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, అడిచర్ల రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు దేవిశెట్టి నవీన్ కుమార్, బైరి శ్రీనివాస్ లతోపాటు స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు జంగాలపల్లి కుమార్, మైపాల్ రెడ్డి, బొడిగె సాయి చందన్, శ్యామల ,శ్రీనివాస్, రవీందర్, వెంకటేష్, శ్రీరాములు, శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ఇలాంటి యాగాలు జరగడం మనందరి అదృష్టం

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 27:**
ఆదిలాబాద్ లోని డైట్ మైదానంలో అత్యంత వైభవోపేతంగా జరుపుతున్న ఆయుత చండీ యాగం భక్తి శ్రద్ధల నడుమ కొనసాగుతోంది. ఆరవ 06 రోజున రాత్రి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి జి నేతృత్వంలో యాగక్రతువును చేపట్టారు. విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా ఉదయం శ్రీ లక్ష్మి గణపతి శ్రీ రుద్ర మృత్యుంజయ సహిత అమృత పాశు పశాస్త్ర హోమములను చేపట్టగా.. ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని గురూజీ యొక్క ఆశీర్వాదం తీసుకున్నారు అదిలాబాద్ ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ఇలాంటి యాగాలు ఆదిలాబాద్ లో జరగడం మనందరి అదృష్టమని అన్నారు..

# ఆస్తికోసమే పర్లయ్య హత్య

- కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ నయూం అస్మీ



**ఏలూరు,డిసెంబర్27( వెలుతురు):**
పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన చెక్కపెట్టెలో మృతదేహం కేసు పోలీసులు ఛేదించారు. ఆస్తికోసమే పర్లయ్యను హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని ఎస్పీ నయీం అస్మీ తెలిపారు. ఈనెల 19న సమాచారం రాగానే ఉండి మండలం యండగండిలోని ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. ఈ కేసులో శ్రీధర్ వర్మ, అతడి రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉన్నట్లు తేల్చామని చెప్పారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. 'మృతదేహం ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించాం. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో వివాహం జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.5ఎకరాల పొలం, కొంత స్థలం, బంగారం ఉన్నాయి. రంగరాజు ఆస్తి కోసం కుట్ర పన్నిన వర్మ.. తులసి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఈ కుట్రలో ఇరికించాలని చూశాడు. క్షత్రియ సేవా సమితి పేరిట తులసి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కొన్నాళ్లు వర్మ, రేవతి నాటకమాడారు. ఈ క్రమంలో కొన్నిరకాల వస్తువులను శ్రీధర్‌వర్మ పంపారు. డిసెంబర్ 19న పర్లయ్య మృతదేహం పంపించారు. డెడ్‌బాడీతో తులసిని భయపెట్టి.. ఆస్తి జోలికి రాకుండా చేయడమే లక్ష్యంగా వర్మ ఈ పన్నాగం పన్నాడు. పర్లయ్యను పట్టించుకునే వారు లేకపోవడంతో ఆయనను చంపేశారు. సుష్మకి చెందిన పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడు. చెక్కపె÷–టటె పార్సిల్‌లో మృతదేహం ఇంటికి రావడంతో తులసి తొలుత భయభ్రాంతులకు గురైనా.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారించగా అసలు నిందితుడు శ్రీధర్ వర్మ పాత్ర బయటపడింది. నిందితుడిని మచిలీపట్నం సమీపంలో అరెస్టు చేశాం. మామ ఆస్తి, అందులో తులసికి చెందాల్సిన వాటాపై కన్నేసి ఈ పథకం రచించినట్లు విచారణలో వర్మ తెలిపాడు. అతడిని ఏం చేసినా అడిగే వారు ఉండరనే తమ కుట్రలో పావుగా వాడుకుని బలిచేశారు. జూన్ నుంచి ఈ కేసుకు కుట్ర పన్నారు 100 మంది పోలీసు సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు' అని ఎస్పీ వివరించారు.

# పేర్ని జయసుధ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**మచిలీపట్నం,డిసెంబర్27( వెలుతురు):**
మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 30న బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులు ఇవ్వనున్నారు. పేర్ని నాని తన సతీమణి పేరుతో పౌరసరఫరాల సంస్థకు మచిలీపట్నంలో గోదాము అ÷–దదెకిచ్చారు. ఇందులో నిల్వ ఉంచిన 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమవడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జయసుధతో పాటు గోదాము మేనేజర్ మానస్ తేజపై మచిలీపట్నం తాలూకా స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు జయసుధ మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది వరదరాజులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లంకె వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసీపీ పోరుబాట

**అమరావతి, డిసెంబర్ 27( వెలుతురు):**
కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటను నిర్వహించింది. చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపిస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. రాష్ట్రప్రజలపై రూ. 15 వేల కోట్ల అదనపు భారం మోపిందని ఆరోపించింది. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరిలో మాజీ మంత్రి రోజా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ అన్నట్లుగా చంద్రబాబు పాలన ఉందని విమర్శించారు. ఓటేసిన ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం కాటేస్తుందని ఆరోపించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసనలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, ఎన్నికలకు ముందు మాటలకు ఇప్పటి చేతలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు తగ్గించాలని రైతులు డిమాండ్ చేస్తే వారిపై కాల్పులు జరిపిన ఘనుడు చంద్రబాబు అన్ని ఆరోపించారు.

# ఫలించిన తెలంగాణ నేతల ఒత్తిడి

- సిఫార్స్ లేఖలు ఆమోదస్తామన్న టిటిటి
- వారంలో రెండురోజులు మాత్రమేనంటూ మెలిక

**తిరుమల,డిసెంబర్27( వెలుతురు):**
తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి. దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు.

# కానిస్టేబుల్ వేధింపులు

- పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం
- కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు



**హైదరాబాద్,డిసెంబర్27( వెలుతురు):**
కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముంబై ఉగ్రదాడి కుట్రదారు

- హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి



**లాహోర్,డిసెంబర్27( వెలుతురు):**
ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది.అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

# విద్యుత్ రంగాన్ని దివాళా తీయించిన జగన్

- 30వేలకోట్ల భారం మోపిన మాజీ సిఎం
- ట్రూ అప్ ఛార్జీలపై ఎందుకు మాట్లడడం లేదు
- వైసిపి పాలనపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,డిసెంబర్27( వెలుతురు):**
తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ పై మంత్రి మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. జగన్ విద్యుత్ సమస్యలపై ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. 'యూనిట్‌కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌ను 8 నుండి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారని ఆయన మండిపడ్డారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి, ఏపీకి 10 వేల మెగా వాట్ల పునారుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని మంత్రి విమర్శించారు. 2022 నుండి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ. 17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించింది. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుండి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాడం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్ కు మాత్రమే చెల్లిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. వీటిగురించి సమాధానం చెప్పకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

# ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలి




**హైదరాబాద్,డిసెంబర్27( వెలుతురు):**
ఆధునిక సమాజంలో విద్యుత్ ఒక నిత్యావసర సరుకుగా మారింది. కార్పొరేట్ సేవలో మునిగి తేలుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దీన్ని ఒక ఫక్తు వ్యాపార సరుకుగా మార్చేసి, సిరులు సృష్టించే సంస్థలుగా విద్యుత్ సంస్థలను తయారు చేస్తోంది. దీనికనుగుణంగా చట్టాలను సైతం మార్చేయడానికి శత విధాలా ప్రయత్నిస్తోంది. తన కార్పొరేట్ అనుకూల సంస్కరణలు చేపట్టాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. దేశమంతా ఒకే చట్టం తీసుకొచ్చి మొత్తం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలతో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ను పూర్తిగా దేశ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని, సోలార్ విద్యుత్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలతో తప్పుడు ఒప్పందాలు చేయించి, కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయాలని చూస్తోంది. అదానీ విద్యుత్ కుంభకోణం నేపథ్యంలో నేడు విద్యుత్ రంగం, ఒప్పందాలు మరోసారి చర్చనీయాంశం అయ్యాయి.

విద్యుత్ రంగంపై కేంద్రానికి పూర్తి నియంత్రణ, ప్రైవేటీకరణ లక్ష్యాలతో మోడీ ప్రభుత్వం విద్యుత్ చట్టం 2003కు సవరణలు చేయడానికి గత నాలుగేళ్లుగా శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. విద్యుత్ ఉద్యోగులు, రైతుల పోరాటం, వామపక్షాల వ్యతిరేకతతో ఇది చట్ట రూపం దాల్చలేదు. అయితే కేంద్ర కనుసన్నలలో మన రాష్ట్రంతో పాటు మరికొన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు ఈ దిశలో విద్యుత్ రంగంలో పూర్తి ప్రైవేటీకరణ విధానాల అమలుకు పూనుకున్నాయి.

తాజాగా అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174.63 కోట్లకు వేలం పాట పెట్టారు. సంస్థ భూములను, ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దెగా చెల్లించి వాడుకోవడానికి అనుమతి ఇస్తున్నారు. విద్యుత్ పంపిణీలో ఏ మాత్రం అనుభవంలేని ఎమినెంట్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్ (ఇ.ఇ.డి.యల్)కు ధారాదత్తం చేయడానికి పూనుకుంది. ఈ కంపెనీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపి కి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చింది. ఇది ప్రజలను దోచుకునే పన్నాగమని గ్రహించిన చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు జరగనున్న నష్టాన్ని తెలియ చేసేందుకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆందోళనను ఉధతం చేశారు. ప్రభుత్వం ఆందోళన చేస్తున్న కార్మికుల మీద 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించింది. అయినా బెదరక కార్మికులు పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రా, వారణాసి డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం దక్షిణ హైదరాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను అదానీ గ్రూప్‌కు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా గత కొన్ని నెలలుగా ఉద్యోగులు, కార్మికులు పోరాడుతున్నారు. మూడేళ్ళ క్రితం ఉత్తరప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులు స్ఫూర్తిదాయక పోరాటం చేసి, యోగి ఆదిత్యనాద్ ప్రభుత్వ ప్రైవేటీకరణ కుట్రలను నిలవరించారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి బిజెపి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, చివరికి ఐక్య సంఘటనలో బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుబంధ కార్మిక బిఎంఎస్ కూడా భాగస్వామిగా ఉండి ఐక్య ఉద్యమాన్ని బలపరచవలసి వచ్చింది. రైతు సంఘాలు, వినియోగదారు సంఘాల మద్దతుతో విద్యుత్ ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వెనక్కి నెట్టారు. గతంలో కాశ్మీర్, పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి ప్రతిపాదనలతో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన వచ్చిన వెంటనే ఆ యా రాష్ట్రాలలో విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా తిప్పి కొట్టారు.మోడీ ప్రభుత్వ కనుసన్నలలో వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఈ కుట్రలను తిప్పికొట్టడానికి దేశవ్యాప్తంగా 27 లక్షల మంది ఉద్యోగులకు నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ వివిధ రూపాలలో సంఘీభావ ఆందోళనలకు పిలుపునిచ్చింది.నేడు మన రాష్ట్రంలో కూడా ఇవే విధానాలు కొనసాగు తున్నాయి. పాతికేళ్ళ క్రితం దేశంలోనే మొదటిసారిగా విద్యుత్ రంగంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు నేడు అధికారంలో ఉన్నారు. అధికారంలో పార్టీలు ఏవైనా విధానంలో మాత్రం మార్పు లేదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశిత విధానాలను అమలు చేస్తూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం ఒక్కటే పనిగా అడుగులు వేస్తున్నారు. అన్ని విభాగాలను ప్రైవేటీకరణ చేయడం కోసం సకల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు తగలబెట్టండని పిలుపునిచ్చి, నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఆదేశాలు ఇచ్చింది టిడిపి. మరో పక్క సోలార్ విద్యుత్ ఒప్పందంలో అవినీతి, అక్రమాలు జరిగాయని అమెరికా కోర్టులో కేసు ద్వారా బహిర్గతమైంది. గత ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో జరిగిన అవినీతిపై అంతర్జాతీయంగా, దేశీయంగా ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యయనం చేస్తామంటూ కాలయాపన చేస్తూ ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ చేసే దిశగా పయనిస్తున్నారు.దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, రైతు సంఘాలు, వినియోగదారులు, వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు చేస్తున్న పోరాట ఫలితంగా పార్లమెంటులో విద్యుత్ సవరణ చట్టాన్ని గత పది సంవత్సరాలుగా చేయలేక పోయింది మోడీ ప్రభుత్వం. అయితే రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా%ౌ%అందులో ఉన్న డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్, జనరేషన్ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగించే ప్రతిపాదనలను వేగంగా అమలు చేయిస్తున్నది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులతో ఎన్నికలకు ముందు ఒప్పందాలు చేసుకుని, ఎన్నికల తర్వాత ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేయడమంటే ప్రజలను, విద్యుత్ ఉద్యోగులను మోసం చేయడం తప్ప మరొకటి కాదు.ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ రంగమంతా ప్రజల డబ్బుతో నిర్మించినదే. ఈ ప్రజల ఆస్తిని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, దానికి మద్దతిస్తున్న ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా వివిధ తరగతుల ప్రజలు, రైతు సంఘాలు, వినియోగదారుల సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు, మేధావుల విశాల ఐక్యత ద్వారా మాత్రమే విద్యుత్ రంగాన్ని కాపాడుకోగలం.

# 20 శాతం మంది లక్షాధికారులు...

## 40 ఏళ్లలోపు వారే

**న్యూఢిల్లీ, డిసెంబర్ 27, వెలుతురు:**
భారతదేశంలోని 20 శాతం మంది మిలియనీర్‌లు 15 శాతం మంది అధిక నికర విలువ కలిగిన ఆర్ హెచ్‌ఎన్‌ఐలు 40 ఏళ్లలోపు వారేనని తాజా అధ్యయనం కనుగొంది. అనరాక్ ప్రాపర్టీ కన్సల్టెంట్స్ చేసిన అధ్యయనం ప్రకారం, ప్రస్తుతం 850,000గా ఉన్న భారతదేశ హెచ్‌ఎన్‌ఐ జనాభా 2027 నాటికి 1.65 మిలియన్లకు చేరుకుంటుంది. అయితే అల్ట్రా హై నెట్ వర్త్ వ్యక్తుల 0తీ యూహెచ్‌ఎన్‌ఐల సంఖ్య (వి30 మిలియన్ కంటే ఎక్కువ ఆస్తులు కలిగిన వ్యక్తులు) కూడా రాబోయే సంవత్సరాల్లో పెరుగుతుందని అధ్యయనం తేల్చి చెప్పింది.నివేదిక ప్రకారం, భారతదేశంలోని హెచ్‌ఎన్‌ఐ జనాభాలో 15 శాతానికి పైగా, వీరిలో ఎక్కువ మంది స్టార్టప్‌లు, యునికార్న్లు, ఐపిఓలు, టెక్-ఆధారిత వెంచర్‌లతో సంపాదిస్తున్నారు. 30 ఏళ్లలోపు వారు, దేశంలోని మిలియనీర్‌లలో 20 శాతం మంది 40 ఏళ్లలోపు ఉన్నారు. ఈ సంవత్సరాల వయస్సు 2030 నాటికి 25 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది అధ్యయనం. ఎందుకంటే యువ పారిశ్రామికవేత్తలు సంపద సృష్టిని పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తున్నారు. భారతదేశంలోని ధనవంతులు ప్రైమ్ రియల్ ఎస్టేట్‌లో భారీగా పెట్టుబడులు పెడుతున్నారని అనరాక్ అధ్యయనం కనుగొంది.మొత్తం ఆస్తి అమ్మకాలలో విలాసవంతమైన గృహాల వాటా, కోవిడ్-19 మహమ్మారికి ముందు ఇది 16%, 2024లో 28%కి పెరిగింది. చాలా విలాసవంతమైనదని అధ్యయనం పేర్కొంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో, గోవా, అలీబాగ్, జైపూర్‌లలో కూడా ఇళ్ల విక్రయాలు జరిగాయి.




దాదాపు 14% యూహెచ్‌ఎన్‌ఐలు విదేశాల్లో ఆస్తిపై కూడా పెట్టుబడి పెట్టారు. దుబాయ్, లండన్, సింగపూర్ ప్రాపర్టీ కొనుగోలుకు అతిపెద్ద హాట్‌స్పాట్‌లుగా మారాయి. 2024లో విదేశీ ఆస్తులపై పెట్టుబడులు రూ.12 కోట్లు పెరిగాయని అధ్యయనం వెల్లడించింది.అధ్యయనం ప్రకారం, దాదాపు 30% మంది కొత్త హెచ్‌ఎన్‌ఐలు తమ సంపదను టెక్నాలజీ, ఫిన్‌టెక్, స్టార్టప్‌లకు ఆపాదించగా, స్థానిక తయారీని ప్రోత్సహించే 'మేక్-ఇన్-ఇండియా' ప్రచారం యూహెచ్‌ఎన్‌ఐల సంపదకు 21% దోహదపడింది. భారతదేశం పెరుగుతున్న హెచ్‌ఎన్‌ఐ జనాభాకు రియల్ ఎస్టేట్ సంపద సృష్టికి ప్రధాన మూలం అని చెప్పవచ్చు.

దాదాపు 15% సహకరిస్తుంది. విలాసవంతమైన, వాణిజ్యపరమైన ఆస్తులు అతిపెద్ద వనరులుగా ఉన్నాయి. తయారీ, రియల్ ఎస్టేట్ కాకుండా, ఈక్విటీ మార్కెట్, స్టార్టప్‌లు భారతదేశంలోని ధనవంతుల సంపదకు మరో రెండు ప్రధాన వనరులు. అధ్యయనం ప్రకారం, స్టాక్ మార్కెట్ ఈక్విటీలపై సంవత్సరానికి 18% డివిడెండ్‌లను ఇచ్చింది. అయితే భారతదేశంలోని 30 ఏళ్లలోపు ఉన్న హెచ్‌ఎన్‌ఐలలో 15% శాతం మంది స్టార్టప్‌లు యునికార్న్లు, ఎఖూలు, టెక్ వెంచర్‌లతో సంబంధం కలిగి ఉన్నారు.2024లో 37% హెచ్‌ఎన్‌ఐలు లంబోర్ఘిని, పోర్షే, రోల్స్ రాయిస్ వంటి ఖరీదైన బ్రాండ్‌లను కొనుగోలు చేయడంతో భారతదేశంలోని అత్యధిక మంది ధనవంతులు విలాసవంతమైన కార్ల కోసం విలాసవంతమైన మొత్తాన్ని ఖర్చు చేస్తున్నారని అధ్యయనం కనుగొంది. అదనంగా, భారతదేశంలోని యూహెచ్‌ఎన్‌ఐలు కస్టమ్ హాలిడేస్, లగ్జరీ క్రూయిజ్‌ల కోసం ఏటా దాదాపు రూ. 6 కోట్లు ఖర్చు చేస్తున్నాయని అధ్యయనం తెలిపింది. ఇది కాకుండా భారతదేశం కస్టమ్ ఆభరణాలు, గడియారాల కోసం అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా మారింది. ధనవంతులు ఈ వ్యానిటీ వస్తువులపై విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. కస్టమ్ వాచీలు, ఆభరణాల కోసం భారతదేశం 5వ అతిపెద్ద మార్కెట్ అంటే నమ్ముతారా.

# ప్రతి కుటుంబం సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- పథకంతో ఆర్థిక స్వావలంబనతో పాటు పర్యావరణానికీ మేలు
- కరెంటు బిల్లుల భారానికి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు వీలు
- మిగులు విద్యుత్ ద్వారా ఆదాయాన్నీ ఆర్జించవచ్చు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ


**విజయవాడ,డిసెంబర్27 వెలుతురు:**
భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పీఎం సూర్యఘర్ పథకంతో లబ్ధి పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని.. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటికి గతంలో దాదాపు మూడు వేల వరకు కరెంటు బిల్లు వచ్చేదని.. ఇప్పుడు పూర్తిగా జీరో బిల్లు వస్తోందని.. తాజా బిల్లును చూస్తే తన అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడంతో రూ. 325 ప్రభుత్వం నుంచి తిరిగి పొందే అవకాశం వచ్చిందన్నారు. పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా అయిదు నెలల కిందట 3 కేవీ సామర్థ్యమున్న సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నానని.. దీంతో చాలా ప్రయోజనం పొందుతున్నానని పథకం లబ్దిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ తెలిపారు. రూ. 78 వేల రాయితీ లభించిందని.. ఈ పథకం చాలా ఆనందాన్నిస్తోందని.. ఇది చాలా మంచి పథకమని అన్నారు. మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల తిరిగి ఆదాయం వస్తోందన్నారు. మరో ఇద్దరికి ఈ సౌర విద్యుత్ వ్యవస్థ పెట్టించానని.. సామాజిక బాధ్యతగా మరో పది మంది పథకం ద్వారా ప్రయోజనం పొందేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. గుంటుపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి.. అక్కడి కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర కార్యకాలాపాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.




# రెండు పార్ట్‌లుగా విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

# అల్లుఅర్జున్ బెయిల్ పిటిషన్ వాయిదా



సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యాడు. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ కోర్టును సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. తొక్కిసలాటలో మరణించిన మహిళ భర్త ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో అరెస్టు చేయకుండా బెయిల్ మంజూరు చేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిసన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులు ఇద్దరికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఇంకా అరెస్ట్ కాని ఇతర నిందితుల్లో నలుగురు సంధ్య థియేటర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఉత్తర్వులను జారీచేశారు.

# మనం ఏదైనా చేయగలం - సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.



# సల్మాన్‌ఖాన్ సికిందర్ టీజర్ వాయిదా




బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

# వీరమల్లులో పాటపాడిన పవన్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్‌ను జనవరి 1న మధ్యాహ్నం 12 గంటలకు లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యాణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యాణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

# మన్మోహన్ పాత్రను రిజెక్ట్ చేయాలనుకున్నా - అనుపమ్‌ఖేర్




మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్. మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్ట్‌ను వదిలేద్దమనుకున్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదొకటి. ఆ చిత్రం వివాదాస్పదం అయ్యి ఉండవచ్చు.. కానీ ఆయన మాత్రం వివాదాలు లేనివాడు అంటూ అనుపమ్ చెప్పుకోచ్చాడు. అనుపమ్ ఖేర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'. ఈ సినిమాకు విజయ్ గుట్టే దర్శకత్వం వహించగా.. సంజయ్ బారు రచించిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్: ది మేకింగ్ అండ్ అన్ మేకింగ్ ఆఫ్ మన్మోహన్ సింగ్' అనే నవళ ఆధారంగా ఈ సినిమా వచ్చింది. 2019లో విడుదలైన ఈ చిత్రం తీవ్ర విమర్శలను ఎదుర్కోంది. మన్మోహన్ సింగ్ కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ఇందులో చెప్పినవన్ని అబద్దాలు అంటు చెప్పుకోచ్చాడు.

# మహిళలెవరూ సీఎం సమావేశానికి హాజరుకానవసరం లేదు - పూనమ్‌కౌర్

ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పుటికపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్. సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలెవరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటిను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ కామెంట్స్‌పై ఎవరెలా స్పందిస్తారనేది చూడాలి.



# నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్

**హైదరాబాద్, డిసెంబర్ 27( వెలుతురు):**
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైలు పట్టాల మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**వరంగల్, డిసెంబర్ 27( వెలుతురు):**
వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దర్గా రైల్వే గేటు వద్ద 40 ఏండ్ల వ్యక్తి డెడ్ బాడీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. అయితే శుక్రవారం ఉదయం ఈ మార్గం గుండా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, తెలుపు రంగు షర్ట్ ధరించాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఏపీ మంత్రులు, ఎంపీలు సంతాపం

**అమరావతి, డిసెంబర్ 27( వెలుతురు):**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల ఏపీ మంత్రులు, ఎంపీలు సంతాపం తెలిపారు. మన్మోహన్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమన్నారు. ఆర్థిక మేధావి కన్నుమూత దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత మన్మోహన్ సింగ్ దే అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మాజీ ప్రధాని మృతికి సంతాపం తెలిపిన పయ్యావుల.. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్బీఐ గవర్నరుగా, ఆర్థిక శాఖ మంత్రిగా.. ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేమని అన్నారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయన్నారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని.. ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని వెల్లడించారు. ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమని అన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని మంత్రి పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### ● ఆర్థిక శిల్పి మన్మోహన్ : సవిత

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్థిక మేధావి కన్నుమూత దేశానికి తీరనిలోటన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఆర్థిక శిల్పి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి పేదలకు అండగా నిలిచారు. మన్మోహన్?సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ● మన్మోహన్ దేశం రుణపడి ఉంటుంది : స్పీకర్ అయ్యన్న

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిపట్ల అయ్యన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "భారత ఆర్థిక వ్యవస్థకు నూతన దిశానిర్దేశం చేసిన దూరదృష్టి నాయకత్వం, విశాల దృష్టితో వ్యవహరించిన ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎప్పటికీ దేశ చరిత్రలో అజరామరంగా నిలిచిపోతారు. ఆయన నిశ్శబ్దం శక్తిగా మారిన గొప్ప నాయకుడు. ఆయన సద్విద్వానికి, నిబద్ధతకు ఈ జన్మంతా భారతదేశం రుణపడి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని స్పీకర్ అయ్యన్న పేర్కొన్నారు.

### ● హృదయపూర్వక నివాళులు: మంత్రి పార్థసారథి

దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచడంలో తనదైన ముద్ర వేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రణాళిక సంఘం డెప్యూటీ చైర్మన్‌గా, ఆర్థిక మంత్రిగా, అనంతరం సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంతో పాటు ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ వంటి చట్టాలను చేసి ప్రభుత్వ పాలనలో కూడా ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఆర్థిక వేత్తగా, సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా కొత్త ఒరవడికి నాంది పలికిన వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియచేస్తున్నామని.. హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నామని మంత్రి పార్థసారథి తెలిపారు.

### ● ఆర్థిక వ్యవస్థ దిశను మార్చిన వ్యక్తి మన్మోహన్: మంత్రి అనగాని


మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మన్మోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థ దిశను మార్చిన వ్యక్తి మన్మోహన్ అని కొనియాడారు. పదేళ్లు ప్రధానిగా పనిచేసినప్పటికీ అతి సాధారణ జీవితాన్ని గడిపిన వ్యక్తి మన్మోహన్ అన్నారు. ఆయన లేని లోటు దేశానికి పూడ్చలేనిది అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

### ● దేశాభివృద్ధిలో కీలకపాత్ర: ఎంపీ వేమిరెడ్డి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. దేశం ఒక గొప్ప ఆర్థికవేత్తని కోల్పోయిందన్నారు. ప్రధానిగానే కాక పలు కీలక పదవులు చేపట్టి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు అని మన్మోహన్ సింగ్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు.

# గ్రామాల్లో మారనున్న రాజకీయం

**నల్గొండ, డిసెంబర్ 27, వెలుతురు:**
రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో ఇక మీదట పంచాయతీల్లో రాజకీయ ముఖ చిత్రం మారబోతోంది. రాబోయే పంచాయతీ ఎన్నికల కోసం పలు సంస్కరణలను కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపాదించగా ఆ చట్ట సవరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందింది. దీంతో గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత చట్టం అమల్లోకి రాబోతోంది. ఈ చట్టం లో పలు కీలకాంశాలను ప్రతిపాదించడం ద్వారా పంచాయతీ ఎన్నికల నాటికి రాజకీయంగా పలు ప్రాధాన్యతలు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యం గా రిజర్వేషన్ల అంశంపై గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం 2018 లో పదేళ్ల పాటు ఇదే రిజర్వేషన్లు కొనసాగేలా చేసిన చట్టాన్ని ఇప్పుడు సవరించడం వల్ల రిజర్వేషన్ల అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది.కొత్త చట్ట సవరణ వల్ల పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు తారుమారు కాబోతున్నా యి. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు మారనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో రంగం సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు ఇప్పుడు డైలమాలో పడిపోయారు. పదేండ్లపాటు రిజర్వేషన్లు అమలులో ఉం డేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుని మంత్రివర్గ ఆమోదం తెలిపింది. ఆ రిజర్వేషన్ల ప్రకారమే ఈసారి కూడా రిజర్వేషన్లు అమలవుతాయని, మ ళ్లీ గెలిచి అధికారంలోకి రావచ్చనే ఆశావాహుల ఆశయాలకు గండిపడింది. ఆశావహులు వారు పోటీ చేయదలచుకున్న స్థానాలపై దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు చేశారు. దీంతో ప్రస్తుత చట్ట సవరణ అమల్లోకి రాగానే రాజకీయంగా ప్రాధాన్యతలు, అంచనాలు మారబోతున్నాయి.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ చైర్మన్‌తో పాటు, మున్సిపాలిటీలు వార్డులు, మున్సిపల్ చైర్మన్ పదవుల్లో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో తాము పోటీ చేయదలచుకున్న స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందో అనే భయంతో ఆశావహులు ప్రస్తుతం స్తబ్ధతగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించిన అనంతరం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటి వరకు తమకే ఉంటాయి అనుకున్న రిజర్వేషన్లు అన్నీ మారుతుండడంతో కిందిస్థాయి రాజకీయాలలోనూ పలు మార్పు లు చేర్పులు ఉంటాయి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు ఆయా మున్సిపాలిటీలలోనూ వార్డు మెంబర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు ఉంద ని తెలుస్తోంది. చట్టసవరణలో పలు కీలకాంశాలు ఇలా..చట్టాన్ని తాజాగా సవరించడం ద్వారా రిజర్వేషన్ల అంశంతో పాటు



పలు ఇతర నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఇక పంచాయతీరాజ్‌లో ఒకే విడత రిజర్వేషన్ విధానం అమల్లోకి వస్తుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగమైన గ్రామపంచాయతీలు, మం డల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు ఇక నుంచి ప్రతిసారి ఎన్నికల సమయంలో మారనున్నా యి. గత ప్రభుత్వంలో చేసిన చట్ట సవరణ వల్ల రిజర్వేషన్లు రెండు పర్యాయాలు అమల్లో ఉం డగా, దీనిని తొలగిస్తూ పంచాయతీరాజ్ చట్టం లో సవరణలు చేశారు. దీంతో ఐదేళ్లకోసారి పంచాయతీ ఎన్నికలు జరిగితే అప్పుడు మరోసారి రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటిస్తుంది.ప్రతి మండలానికి కనీసంమండలంలో కనీసం ఐదుగురు ఎంపిటిసిలు ఉండే విధంగా ప్రభుత్వం ఈ చట్టంలో సవరణ చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టంలో జనాభా ప్రాతిపదికన ఉండడంతో కొన్ని చోట్ల ఇద్దరు, ముగ్గురు, మరికొన్ని చోట్ల ఐదుగురు, మరికొన్ని చోట్ల పది మంది ఎంపిటిసిలు ఉన్నారు. దీంతో ముగ్గురు ఎంపిటిసిలు ఉన్నచోట్ల పరిపాలనాపరమైన కొన్ని ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఈ నిబంధనను సవరించాలని ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాలు ప్రభుత్వంపై చాలా రోజులు గా ఒత్తిడి తెచ్చాయి. దీంతో చట్టసవరణకు ప్రతిపాదించిన అంశాల్లో ఇక నుంచి ప్రతి మండల పరిషత్ పరిధిలో కనీసం అయిగురు ఎంపిటిసిలు ఉండేలా నిబంధనను పొందుపర్చారు. కలెక్టర్‌కి ఉప సర్‌ంపచ్‌నుగత ప్రభుత్వంలో అమల్లో ఉన్న చట్టంలో పేర్కొన్న నిబంధనల్లో ముఖ్యమైనది కలెక్టర్‌కు పంచాయతీలకు ఉన్న అధికారం. సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయకపోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఆ సర్పంచ్‌ను సస్పెండ్ చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉండేది. అయితే ఆ తర్వాత ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు అతడు కూడా అవినీతికి పాల్పడితే తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉండేది కాదు. దీనిపైనా సర్పంచ్‌ల చాంబర్, ప్రజాప్రతినిధుల సంఘాల నుంచి అనేక ఫిర్యాదులు విజ్ఞప్తులు రావడంతో పంచాయతీరాజ్ చట్టసవరణలో ఈ అంశాన్ని చేర్చింది. తాజా సవరణల్లో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించే ఉప సర్పంచ్‌ను కూడా సస్పెండ్ చేసే అధికారం కూడా కలెక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు సైతం తమ ఎన్నికల ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించా ల్సి ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన సవరణల్లో భాగంగా వార్డు సభ్యులకు మినహాయింపు లభించింది. దీంతో ఇక మీదట జరిగే ఎన్నికల్లో వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చులను సమర్పించాల్సిన అవసరం లేదు.ఔటర్ రింగురోడ్డు పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను సమీప పురపాలక సంఘాల్లో విలీనం చేస్తూ చట్టాన్ని సవరించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 80 గ్రామ పంచాయతీలను స్థానిక పురపాలక సంఘాల్లో విలీనం చేస్తూ చట్టంలో సవరణలు చేశారు. దీంతో ఇప్పటి వరకు ఆయా పంచాయతీల పరిధిలో ఉన్న ఆశావాహులకు పదవుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది.

# మహిళల చేతికి సోలార్ పవర్ స్టేషన్



**హైదరాబాద్, డిసెంబర్ 27, వెలుతురు:**
మహిళా సంఘాలకు ఉపాధి మార్గాలు కల్పించి వారిని మరింత శక్తమంతంగా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా వారికి సోలార్ ప్రాజెక్టులు అందజేయనుంది.తెలంగాణ ప్రభుత్వం మరో సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొస్తోంది. ఈ మధ్య కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిన సోలార్ పవర్ విస్తరణ బాధ్యతను మహిళా సంఘాలో చేతిలో పెట్టనుంది. అదే టైంలో కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ బస్‌లను కూడా వారికే ఇవ్వబోతోంది. ఈ రెండు విజయవంతమైతే దేశానికే తెలంగాణ మహిళా సంఘాలు ఆదర్శంకానున్నాయి. తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీటింగ్‌లో ప్రభుత్వం చేపట్టే బోయే పథకాల అమలు విధానంపై అధికారులతో చర్చించారు. తెలంగాణ వ్యాప్తంగా 231 ఎకాల సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుకు సిద్ధమైనట్టు వివరించారు. వీటి బాధ్యతను మహిళా సంఘాలు ఇవ్వాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. మహిళాశక్తి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన సీఎస్ సోలార్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ బస్‌లపై ఆదేశాలు జారీ చేశారు. మహిళా సంఘాల ద్వారానే 231 ఎకరాల్లో సోలార్ ప్లాంట్లు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రయోగాత్మకంగా ఐదు జిల్లాల్లోని మహిళా సంఘాలకు ఇందుకు సిద్ధం చేయాలన్నారు. ఆరు నెలల్లోనే 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వినియోగంలో లేని ఎండోమెంట్ భూములు వారికి కౌలుకు ఇచ్చి అక్కడే ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు 150 ఎలక్ట్రిక్ బస్సులు మహిళా సంఘాలు కొనేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వాటి నిర్వహణ బాధ్యత తెలంగాణ ఆర్టీసీ చూసుకుటుందన్నారు. దీనికి కూడా ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆసక్తి ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ఈ మధ్య కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు డీజిల్‌తో నడుస్తున్న బస్‌ల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే తిరుగుతాయని చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే ముందుగా హైదరాబాద్‌లో డీజిల్ బస్‌లు తిరగకుండా చేయాలని చూస్తున్నారు. అన్ని ఎలక్ట్రిక్ బస్‌లు నడిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్న రూట్‌లలో ఎలక్ట్రిక్ బస్‌లు తిరుగుతున్నాయి. ఆటోలు, ఇతర డీజిల్ వాహనాలను తగ్గిస్తామన్నారు.

సమీప భవిష్యత్‌లో హైదరాబాద్‌లో డీజిల్ వాహనాలే ఉండబోవని ప్రకటించారు. ఇలాంటి సంస్కరణలు తీసుకురావాలంటే ప్రభుత్వమే ఎలక్ట్రిక్ వాహనాలు కొనడం బడ్జెట్‌కు మించిన భారం అవుతుంది. అందుకే ఇందులో ప్రజలను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే మహిళలకు ముందుగా ఆ అవకాశం ఇవ్వబోతోంది. అది విజయవంతం అయితే మిగతా వారికి ఈ ఛాన్స్ ఇస్తారు. ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం అయితే మాత్రం మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అందుకు తగ్గట్టుగానే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచిరోజులు

### ● టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి

**గుంటూరు, డిసెంబర్ 27( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితో లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం దేవాలయాల వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయాలు, విగ్రహాలపై దాడులు పెరిగాయని ఆయన మండిపడ్డారు. పలు ఆలయాలకు చెందిన రథాలను సైతం కాల్చివేసిన ఘటనలు వెలుగు చూశాయని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని ఆయన చెప్పారు.

# మళ్లీ రంగంలోకి వీఆర్వోలు




**హైదరాబాద్, డిసెంబర్ 27, వెలుతురు:**
రెవెన్యూ శాఖకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో అధికారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంతో పాత ఉద్యోగులను మళ్లీ ఎఖీలుగా విధుల్లోకి తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ నెల 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు గడువు విధిస్తూ తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ధరణిని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో లాంటి కీలక వ్యవస్థను రద్దు చేసింది. వాటి స్థానంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు.ఆ సమయంలో వీఆర్వోలు, వీఆర్ఏ లను ఇతర శాఖలకే కేటాయించారు. ఆ సమాచారాన్ని సేకరించి అర్హత ఉన్న ఉద్యోగులను తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా విధుల్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిసెంబర్ 28 నెలలోగా అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పెట్టాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణలో మొత్తం 10,911 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. వారిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు మొదలైంది. వారికి తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది. లేకపోతే రెవెన్యూ శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఏదైనా కొత్త పేరుతో వారికి తిరిగి రెవెన్యూ అధికారులుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్ఏ, వీఆర్వోలను రెవెన్యూ శాఖలో గతంలో నిర్వహించిన విధులు అప్పగించనున్నారు.వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి అదే పోస్టుల్లోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. జూనియర్ రెవెన్యూ అధికారి పేరుతో ప్రతి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా భూమి సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. ధరణి కారణంగా వేలాది మంది భూములు కోల్పోయారని, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించి సమస్య పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించార. ఈ క్రమంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని తొలగించి భూ భారతి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారు. త్వరలోనే బిల్లును చట్టం చేసి దీని ద్వారా రెవెన్యూ అధికారులు మళ్లీ పాత శాఖలో బాధ్యతలు చేపట్టనున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com